జయశంకర్‌కు ఘన నివాళి

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘన నివాళి అర్పించారు. జయశంకర్ విగ్రహాలు, చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. జయశంకర్ సారు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం జయశంకర్ తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, జూన్ 21

సిద్దిపేట : ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కౌన్సిలర్లు

మిరుదొడ్డి: జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్‌లో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సిద్దిపేట టౌన్: ఆచార్య జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు

మద్దూరు(ధూళిమిట్ట): ధూళిమిట్టలో ఆచార్య జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

నల్లపోచమ్మ చెరువును పరిశీలిస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

చేర్యాల, జూన్ 21 : మండలంలోని నాగపురి గ్రామ శివారులోని నల్లపోచమ్మ చెరువు నుంచి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ కోరారు. శుక్రవారం నల్లపోచమ్మ చెరువును రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అనుమతులు లేకుండా ప్రైవేట్ వ్యక్తులు చెరువు మట్టిని తరలిస్తూ వ్యాపారం చేస్తున్న విషయాన్ని ఎంపీపీ ఇరిగేషన్ ఏఈ నర్సింహులు, రెవెన్యూ ఆర్ఐ రాజేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం నర్సింహులు, సందీప్, నవీన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

చింతమడక పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

సిద్దిపేట, జూన్ 21: సీజనల్ వ్యాధులపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్వరం విరోచనాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యం అందించాలని సూచించారు.అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్‌కు వచ్చే మహిళలకు స్క్రీనింగ్ నిర్వహించి చికిత్స అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కాశీనాథ్, వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

తిరుపతిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి, జూన్ 21 : మండలంలోని దాచారం గ్రామపరిధిలోని రాంసాగర్‌కు చెందిన బీఆర్ఎస్ యూత్ విభాగం మండల కార్యనిర్వహక అధ్యక్షుడు ఘనపురం తిరుపతి సతీమణి, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కీస నీలాంభర్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా ఇద్దరు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, శేఖర్‌బాబు, రామరావు ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

జక్కాపూర్‌లో తనిఖీ చేస్తున్న ఏవో రమణి

నారాయణరావుపేట, జూన్ 21 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో రమణి హెచ్చరించారు. మండలంలోని జక్కాపూర్‌లో శుక్రవారం విత్తన దుకాణాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నారాయణరావుపేట మండలంలో విత్తనాల కొరత లేదన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

భూంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 21 : విద్యార్థులు కష్టపడి విద్యను అభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల, విద్యార్థులకు తనవంతు సహకారం అందజేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉమా రాణి, ఉపాధ్యాయులు కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలి

అల్వాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న పోలీసు రాజులు, మాధవరెడ్డి

మిరుదొడ్డి, జూన్ 21 : విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్టు వ్యవస్థాపకుడు మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో అల్వాల జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, విద్యా సామగ్రిని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, మాజీ సర్పంచ్ కిష్టయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల గౌరవానికి భంగం కలిగించొద్దు

పోలీస్ కమిషనర్ అనురాధ

మాట్లాడుతున్న కమిషనర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 21: ఫిర్యాదుదారుల గౌరవానికి భంగం కలిగించొద్దని పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషరేట్‌లో రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది నిబద్ధతో విధులు విర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ గౌరవించాలన్నారు. ప్రజల ఫిర్యాదులపై పోలీసులు బాధ్యాతాయుతంగా వ్యవహరించి చట్టపరంగా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రిసెప్షనిస్ట్ ప్రతి దరఖాస్తుపై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్‌లో జనరేట్ చేసిన రసీదు ఇవ్వాలన్నారు. సీసీటీయన్‌యస్ ప్రాజెక్ట్ ద్వారా పిటిషన్ మేనేజ్మెంట్‌లో భాగంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని పిటిషన్,ఎంక్వయిరీ రిపోర్ట్ స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఎస్సై నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ నముక్

మద్దూరు(ధూళిమిట్ట), జూన్ 21 : ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 4వ వార్డులో శుక్రవారం సీడీపీ నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీటీసీ ఇస్లావత్ నముక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బావు కనకయ్య, నాయకులు మంద రాజు, దుడ్డెల విజయ్, ఎనగందుల యాదగిరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మందులు క్రమం తప్పకుండా వాడాలి

గజ్వేల్, జూన్ 21: వివిధ రకాల వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని చెన్నైకు చెందిన ఐసీఎంఆర్ వైద్యుడు కొంగ్‌సాయి అన్నారు. శుక్రవారం గజ్వేల్ దవాఖానలో ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసిసెస్) వ్యాధిగ్రస్తులు, మందుల వాడకంపై తెలుసుకొని వారితో నేరుగా మాట్లాడారు. ఎన్‌సీడీ వైద్య బృందం ద్వారా జిల్లాలో పంపిణీ చేస్తున్న మందులు, ఏవ్యాధిగ్రస్తులు ఎంత మంది ఉన్నారో తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ కోఆర్డినేటర్ రాజేందర్, లక్ష్మి, వాసుదేవ్, మహేశ్వరీ, రమేశ్ పాల్గొన్నారు.

నేటి నుంచి జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

సిద్దిపేట అర్బన్, జూన్ 21 : సిద్దిపేట పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నేటి నుంచి సోమవారం వరకు జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ ఆధ్వర్యంలో జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు జరుగనున్నాయి. నేడు 3వ (వ్యవసాయం), 2వ (గ్రామీణాభివృద్ధి), 4వ(విద్యా, వైద్యం) స్థాయీ సంఘ సమావేశాలు, సోమవారం 5వ (స్త్రీ, శిశు సంక్షేమం), 6వ (సాంఘిక సంక్షేమం),7వ (పనులు), 1వ స్థాయి(ఆర్థిక, ప్రణాళిక) సంఘ సమావేశాలు జరుగనున్నాయి.

గ్రూప్-2 పోస్టులు పెంచకుంటే ఉద్యమం తప్పదు

సిద్దిపేట అర్బన్, జూన్ 21 : గ్రూప్-2 పోస్టులు పెంచకుంటే ఉద్యమం తప్పదని బీఆర్ఎస్‌వీ సిద్దిపేట పట్టణ అధికారి ప్రతినిధి మెరుగు మాధవ్ ఓ ప్రకటనలో తెలిపారు. లేనిపోని హామీలు ఇచ్చి నిరుద్యోగుల పుణ్యాన గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తుండటం సిగ్గుచేటన్నారు. గ్రూప్ 2 పోస్టులు పెంచడమే కాకుండా ప్రతి పరీక్షకు మధ్యలో నిర్ధిష్టమైన కాలవ్యవధి ఇవ్వాలని, లేకపోతే నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

గజ్వేల్, జూన్ 21: పరిశుభ్రత వాతావరణంతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని గజ్వేల్ సబ్ యూనిట్ మెడికల్ అధికారి బి.శ్రీనివాస్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో డ్రైడే-ఫ్రై డే సందర్భంగా దోమల నివారణకు మందులు పిచికారీ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాలమణి, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్, రమేశ్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ మనుచౌదరి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, జూన్ 21: అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ మను చౌదరి సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లా విద్యాశాఖ, ఇంజినీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 814 అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఇప్పటి వరకు 465 పాఠశాలల్లో పనులు పూర్తి చేసినందుకు రూ.16 కోట్లు మంజూరు చేశామన్నారు. మిగిలిన 349 పాఠశాలల్లో చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సమావేశంలో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఇంజినీరింగ్, ఆర్‌అండ్‌డబ్ల్యూ, పంచాయతీ రాజ్, ఈఈ, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

జేఎల్ఎం రమేశ్‌కు మెమో జారీ

కొమురవెల్లి, జూన్ 21 : ఐనాపూర్, తపాస్‌పల్లి పరిసర ప్రాంత రైతులను ఇబ్బందులు పెడుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న జేఎల్ఎం రమేశ్‌కు మెమో జారీ చేయడంతో పాటు కట్టర్ నర్సింహులును విధుల నుంచి తొలిగించినట్లు శుక్రవారం చేర్యాల ఏడీఈ రత్నాకర్‌చారి తెలిపారు. ఐనాపూర్‌లో గురువారం మాజీ సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో రైతులు విద్యుత్ సిబ్బందిని తొలిగించాలని ఆందోళన చేసిన విషయం విదితమే. కాగా ఆ ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది కొరత కారణంగా జేఎల్ఎం రమేశ్‌తో విధులు నిర్వహింపజేస్తామని తెలిపారు.

అర్థమయ్యేలా బోధించాలి

కలెక్టర్ మనుచౌదరి

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 21 : పిల్లలకు అర్థమయ్యేలా అంగన్‌వాడీ టీచర్లు బోధించాలని కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. కొండపాక మండలంలోని దుద్దెడలోని శంభుదేవాలయ ఆవరణలో మూడు రోజులుగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ విధానంపై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడారు. పిల్లలు తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు సరైన విధంగా తింటున్నారా లేదా వారి తల్లిదండ్రులతో పాటు వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. త్వరలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని శారద, సంబంధితశాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట అర్బన్, జూన్ 21 : సిద్దిపేట పట్టణంలోని రామ్‌నగర్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట్ల పరశురాములు, ఉపాధ్యక్షులుగా కృష్ణ, కార్తీక్, పరశురాములు, లింగం, నరేశ్, ప్రధాన కార్యదర్శులుగా నవీన్, మహేశ్, యాదగిరి, రాజు, కార్యదర్శులుగా మహేశ్, ప్రశాంత్ ఎన్నికయ్యారు.

వసతుల కల్పనకు కార్పొరేట్ సహకారం

కొత్తూరులో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ములుగు, జూన్ 21 : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కార్పొరేట్ సంస్థలు సహకారం అందిస్తున్నాయి. మండలంలోని కొత్తూరు, బండతిమ్మాపూర్ గ్రామాల్లో ఉచిత నీటిశుద్ధి కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలలో మోడ్రన్ టాయిలెట్లను 'కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ'లో భాగంగా కోకాకోలా సంస్థ సహకారంతో శుక్రవారం సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో కోకాకోలా సంస్థ ప్రతినిధి శ్వేతపునిత్, స్పెషల్ ఆఫీసర్ నర్సింగరావు, కాంగ్రెస్ నాయకుడు గణేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవినీతిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

సిద్దిపేట, జూన్ 21: పార్టీ మారిన వారు అవినీతిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ యూత్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు రజినీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ యువజన నాయకులు జువ్వన కనకరాజు, సాయి ప్రేమ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సిద్దిపేట అభివృద్ధిలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కౌన్సిలర్లు దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్ విసిరారు. భూ కబ్జాలు చేసి కాంగ్రెస్‌లోకి వెళ్లిన వారు... అవినీతి గురించి మాట్లాడడం duయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. అవినీతి భూ కబ్జాలు చేసింది మీరు... మీ లాంటి వాళ్లు పార్టీ నుంచి పోవడం వల్ల బీఆర్ఎస్‌కు పట్టిన దరిద్రం పోయిందన్నారు. బీఆర్ఎస్ సింబల్ మీద గెలిచిన మీరు కౌన్సిలర్ పదవి రాజీనామా చేసి, మళ్లీ గెలువాలన్నారు. సిద్దిపేటలో 150 కోట్ల అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపితే స్పందించరా అని ప్రశ్నించారు. సిద్దిపేటలో వెటర్నరీ కళాశాల, శిల్పారామం, రంగనాయక సాగర్ పనులు ఆపితే ఎవరూ నోరు మెదపలేదన్నారు. ఇప్పటికైనా ఆరోపణలు మాని, ఆరు గ్యారెంటీల అమలు కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బెల్లంకొండ వెంకట్, దరిపల్లి శ్రీను, చాంద్, బషీద్ పాల్గొన్నారు.

రోగాలు పొంచి ఉన్నాయి జాగ్రత్తగా ఉండాలి

మురుగు నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితా వెంకన్న

హుస్నాబాద్‌టౌన్, జూన్ 21: వర్షాకాలంలో రోగాలు పొంచి ఉంటాయని, వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయ ఆవరణతోపాటు పలు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్లలో పనికిరాని వస్తువుల్లో నిల్వ నీటినిపారబోయించి, మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ పున్న లావణ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వార్డు అధికారి జలెంధర్, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

నిరుపేదలకు అండగా ఉంటాం

తొగుట, జూన్ 21: నిరుపేదలకు అండగా ఉంటామని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మండలంలోని కన్గల్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి గారి మహిపాల్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకొని మైరుగైన చికిత్స కోసం రూ. 2 లక్షల ఎల్‌వోసీని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్‌లు పాగాల కొండల్‌రెడ్డి, కొంగారి నర్సింహులు, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, నిరంజన్‌రెడ్డి, ఎన్న భూపాల్‌రెడ్డి, గంట రవీందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, చిక్కుడు స్వామి పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

చేర్యాల, జూన్ 21 : జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన నరేందర్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం చేర్యాల మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తన ఫోన్ పోగొట్టుకున్నాడు. మున్సిపల్ కార్యాలయంలో ఆర్ ఐగా విధులు నిర్వహిస్తున్న దబ్బెటా కృష్ణ మొబైల్ ఫోన్‌ను గుర్తించి సోషల్ మీడియా ద్వారా లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేయగా సదరు వ్యక్తి మున్సిపల్ కార్యాలయానికి రావడంతో బాధితుడు పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించాడు. ఫోన్‌ను గుర్తించి సదరు వ్యక్తికి అందజేసిన ఆర్ఐ కృష్ణను పలువురు అభినందించారు.

డాక్టర్ రంగయ్య మృతిపై మంత్రి పొన్నం సంతాపం

హుస్నాబాద్, జూన్ 21: హుస్నాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ బొద్దున రంగయ్య మృతిపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో డాక్టర్ రంగయ్య చేసిన సేవలను కొనియాడారు. రంగయ్య మృతిపై మున్సిపల్ చైర్‌పర్సన్ రజితావెంకట్, వైస్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్‌గా సంతోష్‌గుప్తా

గజ్వేల్, జూన్ 21: లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్‌గా గజ్వేల్ పట్టణానికి చెందిన గోలి సంతోష్‌గుప్తాను నియమించారు. గతంలో కొండపోచమ్మ దేవాలయ కమిటీ డైరెక్టర్‌గా, లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనవంతుగా సేవా కార్యక్రమాలు చేట్టడంతో పాటు క్లబ్ నిర్ణయించే ప్రతి దాంట్లో పాలుపంచుకుంటానన్నారు. తనకు సహకరించిన డిస్ట్రిక్ గవర్నర్ నగేశ్‌పంపాటి, అమర్నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా నర్సింహగౌడ్

ఎన్నికైన వేలూర్ గీత వృత్తి సొసైటీ సభ్యులు

వర్గల్, జూన్ 21 : మండలంలోని వేలూర్ గ్రామ గీత వృత్తికార్మికసంఘం ఎన్నికలు స్థానిక ఎల్లమ్మదేవాలయం వద్ద శుక్రవారం గజ్వేల్ ఎక్సైజ్‌శాఖ అధికారుల సమక్షంలో ప్రశాంతంగా జరిగాయి. సొసైటీ అధ్యక్షుడిగా తిమ్మాయిపల్లి నర్సింహగౌడ్, ఉపాధ్యక్షుడిగా పంజాల నాగరాజుగౌడ్, డైరెక్టర్లుగా గుండుకాడి వెంకటేశంగౌడ్, పంజాల శ్రవన్‌గౌడ్, తిమ్మాయిపల్లి స్వామిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సొసైటీ ప్రతినిధి గుండుకాడి వెంకటేశంగౌడ్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అనగా, చింతకింది @ జెర్రిపోతుల లక్ష్మి, భర్త: శంకర్, వయస్సు: 43 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 1-19, ముట్రాజ్‌పల్లి గ్రామం, గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా-502 278, మొబైల్ నెం. 9704485571 వారు తనకు చెందిన డాక్యుమెంట్ నెం. 1330/2007, తేది: 20-01-2007గల ఒరిజినల్ సేల్‌డీడ్ పోయినది. ఎవరికైనా దొరికినచో దిగువ నెంబర్‌పై నన్ను సంప్రదించండి.

సం/- **K. కరుణాకర్**, అడ్వకేట్ గజ్వేల్ గ్రామం, గజ్వేల్ మండలం, సిద్దిపేట జిల్లా-502 278, **సెల్: 8008095832.**